# మంచినీటి సమస్య.. తీవ్రతరం..

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 27 ఫిబ్రవరి 2024 పేజీలు 8



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ముఖ్యంగా క్యాతన్ పల్లి వత్తు గుండ్ల గ్రామాలలో కొన్ని వార్డులలో చాలా రోజుల నుండి నీటి సమస్య వేధిస్తుంది ముందే వేసవి సమీపిస్తున్న కొద్ది సమస్య మరింత జఠిలం అవుతుందని అయ గ్రామాల ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు తక్షణమే స్పందించి మంచి నీటి సమస్య తీర్చల్సిందిగా అయ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# అవిశ్వాసానికి లైన్ క్లియర్..!

- పలుమార్లు బిఆర్ఎస్ కౌన్సిలర్లు అధిష్టానంతో చర్చ జరిపిన విఫలం
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అవిశ్వాసం అంశంపై ఫోకస్
- చైర్మన్, వైస్ చైర్మన్‌ల తీరు నచ్చకపోవడం వల్లే బిఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసానికి తెర లేపారు
- 23 మంది సంతకాలతో కూడిన లెటర్‌ని కలెక్టర్‌కి అందజేత




**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** స్థానిక పురపాలకలో చైర్మన్, వైస్ చైర్మన్ పై అవిశ్వాసం ఏర్పాటు చేయడానికి లైన్ క్లియర్ అయింది. రెండు నెలల కాలంలోనే అవిశ్వాసం పెట్టి తీరుతామని విస్తృతంగా ప్రచారం చేసిన ఓ వర్గం కౌన్సిలర్ల మాట నెగ్గినట్లు అయింది. అవిశ్వాసంపై బిఆర్ఎస్ కౌన్సిలర్లు అధిష్టానంతో చర్చ చెప్పేందుకు పలుమార్లు సిద్ధమైనప్పుడల్లా వివిధ కారణాల రిత్యా వాయిదాలు పడుతూ వచ్చింది. రెండు వారాల క్రితం బిఆర్ఎస్ కౌన్సిలర్ చేసిన చివరి ప్రయత్నంలో రాజపేట సమీపంలో ఉన్న తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ లేకుండానే 21 మందితో కౌన్సిలర్‌తో సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. నిర్వహించిన సమావేశంలో 13 మంది అవిశ్వాసానికి అ నుకూలత వ్యక్తం చేయడం, మిగతా కౌన్సిలర్లు పాత సభ్యులను కొనసాగించేలా చేయాలని విన్నవించడం జరిగింది.

– **అవిశ్వాసంపై ఉత్పన్నమైన ప్రశ్నకు చెక్....!** కౌన్సిలర్లలో ఏక అభిప్రాయం లేకుంటే అవిశ్వాసం ఎలా నెగ్గుతారు, ప్రత్యర్థి పార్టీ అవకాశం ఇచ్చిన

మిగతా 2లో

# ఉన్నత పదవుల్లో కందనూలు నేతలు

- ఎమ్మెల్యే నుండి సిఎం వరకు అక్కడివారే
- మహబూబ్‌నగర్ జిల్లాకు పెద్ద దిక్కు వారేనా
- కాంగ్రెస్‌లో చర్చనీయాంశం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పాలకులు మారిపోయారు. ఎమ్మెల్యే స్థాయి నుండి సిఎం స్థాయి వరకు ఉన్న ప్రజా ప్రతినిధులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కందనూలు నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందినవారు కావడం విశేషం. ఈ జిల్లాలో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో 12 అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. అదేవిధంగా త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా రెండు స్థానాల్లో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపి గెలుపించుకునేలా పార్టీ అగ్రనేతలు కసరత్తు చేస్తున్నారు. ఇలా ఉండగా మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్యంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ తరపున పోటీచేసి గెలుపొందిన యెన్నెం శ్రీనివాస్ రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా వాసి. గతంలో కూడా బిజెపి నుండి యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎంమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. వెల్దండ మండలానికి చెందిన యెన్నంకు మహబూబ్ నగర్‌లో మంచి పట్టు ఉంది. పలువురు రాష్ట్రస్థాయిలో ముఖ్య పదవుల్లో ఉండగా మరికొంత మంది జాతీయ స్థాయిలో వివిధ పదవుల్లో ఉన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖామంత్రిగా కొనసాగుతున్నారు. ఉమ్మడి జిల్లా కొడంగల్ నుండి గెలుపొందిన ఎమ్మెల్యే ఎనుముల రేవంత్ రెడడ్డి ఏకంగా ముఖ్యమంత్రిగా పదవి చేపట్టారు. ఈయన కూడా నల్లమల్ల జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధి కావడం విశేషం. అయితే ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నిన్నమొన్నటివరకు కొనసాగిన డా॥ మల్లురవి కూడా నాగర్‌కర్నూల్ నుండి గతంలో ఎంపిగా పనిచేసిన వ్యక్తే. ప్రస్తుతం ఆయన తన పదవికి రాజీనామా చేశారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ స్థానం నుండి ఎంపిగా పోటీచేసేందుకే తాను పదవికి రాజీనామ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి మరోసారి ఎంపిగా కాంగ్రెస్ తరపున పోటీచేసేందుకు ఉత్సవం చూపిస్తున్న ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు డా॥ చల్లా వంశీచంద్ రెడ్డి కూడా నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన వ్యక్తి. చల్లా వంశీపేరును ఇటీవల కోస్గి బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం విశేషం. అదేవిధంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, అక్కడ ఎమ్మెల్యేగా ఓడిపోయిన మరోసారి నాగర్‌కర్నూల్ ఎంపిగా పోటీచేసేందుకు

మిగతా 2లో

# గద్వాల రైల్వే స్టేషన్‌కు మహర్దశ

- అమృత్ భారత్ పథకంలో గద్వాల రైల్వేస్టేషన్ అభివృద్ధికి రూ.9.49 కోట్లు
- పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అమృత్ భారత్ పథకంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ గద్వాల రైల్వే స్టేషన్ ను ఎంపిక చేయడంతో మహర్దశ ఏర్పడిందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా గద్వాల రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 9.49 కోట్ల నిధులను మంజూరు చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను వర్చువల్ గా శంకుస్థాపనలు చేశారు. అందులో భాగంగా సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల జంక్షన్ రైల్వే స్టేషన్ లో పున: నిర్మాణం పనుల శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా నాకర్నూల్ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ హాజరయ్యారు. ఎంపీ, ఎమ్మెల్యేకు రైల్వే అధికారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో వ్యాప్తంగా రైల్వేస్టేషన్ పునర్నిర్మాణానికి ఒకేసారిగా పనులు ప్రారంభం చేసే విధంగా ప్రత్యక్ష ప్రసారం ఈ స్క్రీన్ లో ప్రసంగాన్ని

మిగతా 2లో

# ప్రశ్నించే గొంతుక గద్దర్..

- గద్దర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రశ్నించే గొంతుక గద్దర్ అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్ హాల్ లో గద్దర్ సంస్మరణ సభ పాయిల్ల గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్దర్ కూతురు వెన్నెల, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నిర్వాహకులతో కలిసి గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన గొప్ప యోధుడు గద్దర్ అని ఆయన సేవలను కొనియాడారు, అనగారిన వర్గాలకు అండగా ఉండి, వాళ్ల జీవితమే తన జీవితమని ప్రజల పక్షాన నిలబడి ప్రజా గొంతుక వినిపించేవారని పేర్కొన్నారు, ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలను చైతన్యపరిచే వారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నంది అవార్డు స్థానంలో గద్దర్ అవార్డు ప్రకటించడం గొప్ప విషయమని అన్నారు. రూ.93 వేల కోట్లు ఖర్చుపెట్టి 94వేల ఎకరాలకు మాత్రమే సాగు నీరు ఇచ్చి చేతులు ఎత్తేసారని మండిపడ్డారు, రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాధనం వృధా కాకుండా పాలన సాగిస్తున్నామన్నారు, అనంతరం గద్దర్ కూతురు వెన్నెల మాట్లాడుతూ సమాజంలో కూడు, గూడు, గుడ్డ మనిషికి కనీస అవసరాలని అవి లేనప్పుడే తిరగబడే శక్తి వస్తుందని పేర్కొన్నారు, ప్రశ్నించే గొంతుక ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారమ వుతాయన్నారు, మహనీయులకు మరణం లేదన్నారు, ఎక్కడ ప్రశ్నించే తత్వం ఉంటదో అక్కడే గద్దర్ ఉంటారన్నారు, అనంతరం వెన్నెల

మిగతా 2లో





## ఉన్నత పదవుల్లో కందనూలు నేతలు

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం సంపత్ కుమార్ ఎఐసిసి కార్యదర్శిగా కొనసాగుతున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడుగా మాజీ మంత్రి డా॥జి.చిన్నారెడ్డి నియమితులయ్యారు. ఈయన కూడా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని వనపర్తికి చెందిన ప్రజా ప్రతినిధి. ఉన్నత పదవుల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు అంతా వివిధ హోదాల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధికి చెందినవారే కావడం గమనార్హం. ఇక్కడ మహబూబ్‌నగర్ జిల్లాకు కూడా పెద్ద దిక్కు వారేనా... అంటు కాంగ్రెస్ చర్చ జరుగుతుంది. స్థానికంగా ఉన్న నేతలు కనీసం రాబోయే రోజుల్లోనైనా నామినేటేడ్ పదవులు కట్టబెట్టి న్యాయం చేస్తారో లేదో అని ఎదురు చూపులు చూస్తున్నారు.

## అవిశ్వాసానికి లైన్ క్లియర్..!

(మొదటి పేజీ తరువాయి)

వాళ్ళమవుతామని మాట్లాడిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాటలను సైతం విని ఆయన సూచించిన అభిప్రాయాలను ఏకీభవిస్తూ పాటిస్తామని ఐదుగురు సభ్యులతో కమిటీ వేయడం కూడా బూడిదలో పన్నీరు పోసినట్లయింది. ఏది ఏమైనా అధిష్టానం మాటలు వినకుండానే బిఆర్ఎస్ కౌన్సిలర్లు పెడచెవిన పెట్టి అవిశ్వాసానికి వెళ్లడం గమనార్హం. ఈ మేరకు 23 మంది సంతకాలతో కూడిన లెటర్‌ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కి అందజేశారు. త్వరలో అవిశ్వాసానికి ఉత్తర్వులు ఇచ్చేందుకు అధికారులు రంగం సిద్ధం అయింది. అవిశ్వాసం నెగ్గెందుకు ఇప్పటికే 23 మంది సంతకాలు చేశారు. బిజెపిలో గెలిచిన ఇద్దరు కౌన్సిలర్లు ఇటీవల రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి సమక్షంలో చేరిన విషయం తెలిసిందే. అయితే చిన్నారెడ్డితో నిర్ణయం తీసుకొని అవిశ్వాసానికి మద్దతుగా నిలిచేందుకు సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవిశ్వాసానికి వెళ్లిన కౌన్సిలర్ల తీరుపై మరోసారి సమావేశాన్ని నిర్వహించినట్లు, ఇప్పటికే చైర్మన్ గట్టి యాదవ్ బిఆర్ఎస్ కౌన్సిలర్లతో చర్చలు జరిపి బుజ్జగింపులు చేసే ప్రయత్నంలో ఉన్నట్లు తెలిసింది.

## కరాటేలో విద్యార్థుల ప్రతిభ



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మాగనూరు మండలంలో ఉమ్మడి జిల్లా స్థాయి కరాటే పోటీల్లో గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. కరాటే మాస్టర్ శేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులు కరాటే లో మెలకువలు నేర్చుకొని ఉమ్మడి జిల్లా స్థాయి కరాటే పోటీలో గ్రీన్, ఎల్లోబెల్ట్‌లు సాధించి ప్రశంస ప్రతాలను అందుకున్నారు. మునుముందు కరాటే పోటీల్లో విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సాధించాలని పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి ఆకాంక్షించారు. విద్యతోపాటు కరాటే పోటీలో రాణించిన విద్యార్థులను ఆయన అభినందించారు. కరట పోటీలో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.పాఠశాల ప్రిన్సిపల్ రాధిక ఉపాధ్యాయ బృందం కరాటే పోటీలో బెల్ట్ లను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ రాధిక, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్‌ను సందర్శించిన యం.ఎల్.ఏ రాజేష్ రెడ్డి





**నాగర్‌కర్నూలు,మేజర్ న్యూస్:** 77 గౌరీదేవిపల్లి మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్ ని సోమవారం నాగర్‌కర్నూలు యం.ఎల్.ఏ కూచుకుళ్లరాజేష్ రెడ్డి సందర్శించారు నీటి శుద్ధి ఎలా జరుగుతుందో మిషన్ భగీరథ అధికారుల ను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ ట్రీట్ మెంట్ ప్లాంట్ ద్వారా నాగర్ కర్నూల్ నియోజికవర్గంలో అనిగ్రామాలకి శుద్ధిచేసిననీళ్లు ఎలావస్తాయో అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ %జుజు% సుధాకర్ సింగ్ మరియు %ణజుజు% లు %డ ాజుజు%లు ఎమ్మెల్యేకి 77%మీణ% భగీరథమిషన్ గురించి వివరించారు. నాయకులు, యూత్ కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

## కురుమూర్తి రైల్వే స్టేషన్ అండర్ గ్రౌండ్ బిర్జ్ ప్రారంభం



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని వెంకటగిరి సమీపంలోని కురుమూర్తి రైల్వే స్టేషన్ అండర్ గ్రౌండ్ బీర్జ్ ప్రారంభ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతో రైల్వే పోలీస్ బృందం. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండలానికి చెందిన బొమ్మ సాయినాథ్ రైల్వే పోలీస్ మరియు వారి రైల్వే పోలీస్ బృందం.

## డాక్టర్ కళ్యాణ్ నాయక్‌ను సన్మానించిన బిజెపి నాయకులు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర నూతన ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా కల్వకుర్తి ప్రాంతానికి చెందిన డాక్టర్ కళ్యాణ్ నాయక్ నియమితులై మొదటిసారి కల్వకుర్తి బిజెపి పార్టీ కార్యాలయానికి రావడంతో కల్వకుర్తి బిజెపి నాయకులు అయోధ్య బాల రాముని చిత్రపటం అందించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంతంలో విద్యార్థి పరిషత్ కార్యకర్తగా చేరి తర్వాత భారతీయ జనతా పార్టీలో సామాన్య పార్టీ కార్యకర్తగా పనిచేయడం జరిగిందన్నారు, ఒక గిరిజన యువకునికి రాష్ట్రస్థాయిలో పదవి రావడం కేవలం బిజెపిలోనే సాధ్యమన్నారు. దేశంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజల సంక్షేమ పథకాలలో అవినీతి రాజ్యమేలిందని, రాబోయే రోజులలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తారన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని, అవినీతి మచ్చలేని బిజెపి ప్రభుత్వం మరొకసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, నాయకులు రవి గౌడ్, వివేకానంద, నరేష్ గౌడ్,చందు ముదిరాజ్, రామ్ రెడ్డి, శివ, చింటూ, సాయి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బడుల్లో వంట ఏజెన్సీలు పరిశుభ్రత పాటించాలి

### - మండల విద్యాధికారి యం.వెంకటయ్య, మండల నోడల్ అధికారి అనిల్ గౌడ్



**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని చిట్యాల ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాధికారి యం.వెంకటయ్య, మరియు మండల నోడల్ అధికారి శ్రీ.అనిల్ గౌడ్, ఆకస్మికంగా ప్రార్థన సమయంలో హాజరై, విద్యార్థులకు తగిన సూచనలు రోజువారీగా బడికి హాజరు కావాలి,సంబంధిత విషయాలపై పట్టు సాధించాలి, పునఃశ్చరణ రివిజన్ జరగాలి ముపై రోజులలో విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులు చేయాలి, సి.ఎల్, తక్కువగా వాడుకోవాలి, అనవసరమైన స్థానిక సెలవులు ఇవ్వకూడదని, మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజనం వద్దన జరగాలి పరిసరాలను గ్రామపంచాయతీ వారితో శుభ్రపరచుకోవాలని, విద్యార్థులకు మంచినీటి సౌకర్యమును పరిశీలించాలని, విద్యార్థులకు వారి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన ఉండాలని, సిలబస్ సకాలంలో పూర్తిచేసి అందరు విద్యార్థులకు చదవడం రాండమ్‌గా వచ్చేటట్లు ఉపాధ్యాయులు ఒక ప్రణాళిక బద్ధంగా బోధించాలని, వంట ఏజెన్సీలు కూడా పరిశుభ్రత పాటించాలి. ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతంగా ఉండేటట్లు రోజువారీగా ఉపాధ్యాయులు సూచనలు సలహాలు ఇవ్వాలి బోధన సమయంలో ఉపాధ్యాయులు టిఎల్ఎం బోధన సామాగ్రిని తప్పకుండా వినియోగించాలని, ఉపాధ్యాయుల బోధన 'బోధన సాధన' రీతిలో జరగాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విభీషణ్, రవీందర్ రెడ్డి, వరలక్ష్మి,సతీష్ కుమార్, విద్యా వాలంటిర్లు పాల్గొన్

## గద్వాల రైల్వే స్టేషన్‌కు మహర్దశ



(మొదటి పేజీ తరువాయి)

వీక్షించారు. తెలంగాణ రాష్ట్రానికి రూ.230 కోట్ల నిధులు కేటాయించి రైల్వే స్టేషన్ పునర్నిర్మాణానికి పనులను ప్రారంభం చేశారు. గద్వాల రైల్వే స్టేషన్ లో ఎంపీ, ఎమ్మెల్యే రూ. 9.49 కోట్లతో చేపట్టే పనులను శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ప్రారంభిం చారు. అనంతరం అమృత్ భారత్ పథకంలో భాగంగా రైల్వే అధికారులు వివిధ పాఠశాల విద్యార్థులకు ఎస్సే రైటింగ్ వీటిలో విజేతలు సాధించిన వారికి ఎంపీ, ఎమ్మెల్యే, ఛైర్మన్, జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, మెమొంటోను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడు ఎప్పుడు లేని విధంగా ఈ పదేళ్ళ కాలంలోనే దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి కృషి చేశారన్నారు. గద్వాల రైల్వే అభివృద్ధి కొరకు నిధులు కేటాయించినందుకు గద్వాల నియోజకవర్గం ప్రజల తరఫునుంచి ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గద్వాల నుండి రాయచూర్ లైను 2013 నుండి డోన్ నుండి కాచిగూడ వరకు ఎలక్ట్రికల్ రైలు పనులను పూర్తి చేశారన్నారు. దాదాపుగా 20 రైళ్లు గద్వాల జంక్షన్లో స్టాప్ ఆగడానికి ఇక్కడ ప్రజలకు ప్రయాణిలకు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం కల్పించారన్నారు. దాదాపుగా అనునిత్యం ప్రజలు హైదరాబాద్ అనేకమైన పనులకై వెళ్లడం జరుగుతుందన్నారు. రైల్వే స్టేషన్ పక్కన ముళ్ళ కంపలను తొలగించి దాదాపుగా 100 ఎకరాలు ఈ ప్రాంతంలో రైల్వే స్టేషన్ పరిధిలో ఏదైనా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. డబుల్ రైళ్లను మహబూబ్నగర్ నుండి డోన్ వరకు చెప్పడానికి 12 కోట్ల రూపాయలు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ రాములు మాట్లాడుతూ.. గద్వాల నియోజకవర్గం ఎంతో ప్రసిద్ధి చెందిన ప్రాంతం.. గతంలో ఈ ప్రాంతం రాజులు పరిపాలించడం జరిగిందన్నారు. మూడు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన గద్వాల ఇటు ఆంధ్రప్రదేశ్ అటు కర్ణాటక తెలంగాణలో మూడు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన నడిగడ్డ ప్రాంతమైన గద్వాలకు రైల్వేస్టేషన్ అభివృద్ధికి అమృత్ భారత్ పథకంలో భాగంగా రూ.9.49 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నన్ను ఎంపీగా గెలిపించి ఐదు సంవత్సరాలు లో రెండు ఏళ్ళు కరోనాలో మూడేళ్లలో ఈ ప్రాంత అభివృద్ధి కొరకు కృషి చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఢిల్లీకి వచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ఢిల్లీలో కేంద్ర మంత్రులను, కమిషనర్లను కలిసి వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు అనేకమైన విషయాలపై ఎమ్మెల్యే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఎంపీపీలు ప్రతాప్ గౌడ్,విజయ్ రాజారెడ్డి, కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, శ్రీను, కృష్ణ, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు , ఆలయం కమిటీ డైరెక్టర్ అభిలాష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేష్ నాగులు యాదవ్, జనార్దన్ రెడ్డి, రామకృష్ణ శెట్టి, సుధాకర్, బంగి సుదర్శన్,కురుమన్న, లక్ష్మీకాంత్ రెడ్డి , దేవేందర్, కృష్ణ, వీరేష్, చిన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక గద్దర్..






(మొదటి పేజీ తరువాయి)

పాట పాడి అందర్నీ ఆకట్టుకున్నారు, కాగా జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ గద్దర్ పోరాటం చిరస్మరణీయం అని అన్నారు, అణిచివేతకు గురైన అన్నగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసేవారన్నారు, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, మాజీ మంత్రి కేటీఆర్ అచ్చంపేట సభలో మతితప్పి మాట్లాడుతు న్నారని, సీఎంగా రేవంత్ రెడ్డిని ముందే ప్రకటిస్తే బీఆర్ఎస్ కు రెండు స్థానాలు కూడా దక్కేవి కాదని ఎద్దేవా చేశారు. 8 లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచారన్నారు, దొర పాలనకు ప్రజలు స్వస్తి పలికిన కేటీఆర్‌కు బుద్ధి రాలేదా అని ప్రశ్నించారు, ప్రజా పాలనలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలయ్యాయని మరో రెండు గ్యారెంటీలు ఈనెల 27న అమలు అవుతాయన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేతుల ప్రభుత్వమే కానీ మాటల ప్రభుత్వం కాదన్నారు, ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటలతో అలరించారు, అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గద్దర్ కూతురు వెన్నెలను శాలువా పూలమాల తో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో నాయకులు బృంగి ఆనంద్ కుమార్, కాయితి విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, సదానందం గౌడ్, ఆంజనేయులు, రాజేందర్, వెంకటయ్య గౌడ్, భోజరాజు శ్రీనివాసులు, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, రాం పర్వతాలు, సంతు యాదవ్, జమ్మల శ్రీకాంత్, ఎస్సై మాధవరెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు పర్ష పాకుల శేఖర్, సైదులు యాదవ్, ఎస్ డి అబ్దుల్, అంజి, మాలిక్, గద్దర్ అభి మానులు, ప్రజలు, ఉన్నారు.

## యన్మంగండ్ల గ్రామంలో నేడు వైద్య శిబిరం

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని యన్మంగండ్ల గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసే వైద్య శిబిరం వద్దకు ప్రజలు తమ ఆరోగ్య సమస్యల్ని దూరం చేసుకొనే అవకాశం కల్పించడం జరిగింది అని విలేకరి వెంకటయ్య ఆ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కేంద్రం నుండి పలు రకాల వైద్య నిపుణులు వస్తారని ఆయన అన్నారు.

## డికె.అరుణని కలిసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

**గద్వాల మేజర్ న్యూస్:** బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె. అరుణను గద్వాలలో మర్యాద పూర్వకంగా కలిసిన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి. కృష్ణా క్లస్టర్ పరిధిలో సాగుతున్న విజయ సంకల్ప యాత్రలో పాల్గొనేందుకు సోమవారం గద్వాలకు వచ్చిన ఆయన గద్వాలలో బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె.అరుణమ్మను కలిశారు. ఈ సందర్భంగా యాత్రా విశేషాలు, ఇతర అంశాలపై ప్రధానంగా చర్చించారు. పార్టీ తరపున ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం బలంగా వినిపించాలని ఈ సందర్భంగా డికె. అరుణమ్మ కోరారు.

## కౌకుంట్ల విద్యార్థికి సెకండ్ ప్రైజ్




**కౌకుంట్ల మేజర్ న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పిల్లలమర్రి సైన్స్ మ్యూజియంలో చిట్టి ప్రయోగాలు సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. జిల్లా పరిషత్ కౌకుంట్ల పాఠశాలకు సంబంధిం చిన టి అజయ్ ఎనిమిదో తరగతి విద్యార్థి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందడం జరిగింది. అజయ్ తక్కువ ధరలో గ్రాస్ కటింగ్ మిషన్ తయారు చేసి ఇట్ ఎగ్జిట్ ను జిల్లా సైన్స్ ఫెయిర్లో ప్రదర్శించడం జరిగింది .అజయ్ చేసిన చిట్టి ప్రయోగాన్ని జడ్జెస్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అజయ్ ని, అజయ్ ప్రోత్సహించిన గైడ్ టీచర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజును అభినందించడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు సోమవారం 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్యామలమ్మ , ఉప ఎంపీపీ తిప్పన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణయ్య, తాసిల్దార్ సతీష్ కుమార్ , నయబ్ తాసిల్దార్ సురేష్, ఆర్ ఐ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005 -2006 పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు వి.వి. కన్వెన్షన్ హాల్లో కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. క్రమశిక్షణతో కూడిన నడవడిక ఏ విద్యార్థి అయితే అలవర్చుకుంటారో అలాంటి వారికి ఎప్పుడైనా సమాజం పట్ల వినయ విదేతలు ఉంటాయని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రామలింగం , ఉమాపతి రెడ్డి భాగ్యరేఖ ,కేతురా, వెంకట్ స్వామి , రామాచారి, బాలరాజ్,తెలియజేశారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపిక మెమోటోరియం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులుగా ఎండి. నజీర్ మరియు బి .రాజు.

# ప్రజలకు ఏమి చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతాపత్రం విడుదల చేయండి

## - విలేకరుల సమావేశంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణ రెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని ఎస్ వి. ఈవెంట్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట మీద నిలబడే వ్యక్తి. దేశ క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పరిపాలించే వ్యక్తి మోదీ. గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం ఇంకా మోసపూరితమైనది. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం కుడా అదే ధోరణి వ్యవహరించడం బాధాకరం. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి లక్ష కోట్లు బడ్జెట్ కావాలి, గత ప్రభుత్వం అప్పుల కుప్ప చేసి ప్రజలను మోసం చేస్తే ప్రస్తుత ప్రభుత్వం కుడా అదే పరిస్థితి. అప్పులపాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ఎలా నడిపిస్తారు.పాత ప్రభుత్వం చేసిన తప్పుల్ని రోజురోజు ప్రజలకు వివరించడానికి ప్రస్తుత ప్రభుత్వం చేస్తుంది. ప్రజలకంతా తెలుసు కాబట్టే పాత ప్రభుత్వాన్ని దింపారు. ప్రజలకు ఏమి చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతాపత్రం విడుదల చేయండి.యావత్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాత ప్రభుత్వంను తిట్టడానికే సరిపోతుంది. మోదీ ప్రభుత్వం ఇప్పటికే 9 వేల కోట్లు రాష్ట్ర సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్రనికి ఆర్థిక సహకారం అందించిన ఘనత నరేంద్రమోదీ ది .పార్లమెంట్ ఎన్నికల వరకు ఇలానే సాగదిస్తారు. కాళేశ్వరం పగిలిన ప్రాజెక్టు ను చూయించడం కాంగ్రెస్ పనిగా మారిందని అన్నారు. నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థులు విజయం సాందించడాం ఖాయం అని అన్నారు. మూడవసారి 400 సిట్లతో ప్రధానిగా నరేంద్రమోదీ విజయం సాధించ బోతున్నరని అన్నారు. రైల్వే బలోపేతానికి ఆర్థిక సహకారం అందించిన ఘనత మోదీది. బంగారు తెలంగాణ ను ఇత్తడి తెలంగాణ కేసీఆర్ చేస్తే, ఇత్తడి తెలంగాణను మట్టి తెలంగాణ చేసేలా రేవంత్ రెడ్డి వున్నాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, యాత్ర ఇంచార్జ్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ,జిల్లా అధ్యక్షుడురామచంద్రారెడ్డి ,రాష్ట్రమైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎగ్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, కౌన్సిలర్ రజక జయశ్రీ బిజెపి సీనియర్ నాయకులు నరసింహ, రామి రెడ్డి, అనిల్ తదితరులు ఉన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్సీ ఎమ్మెల్యే : అఖండ భజనను ప్రారంభించిన చైర్మన్ చిన్న కృష్ణయ్య



**గద్వాల (అల్లంపూర్) మేజర్‌న్యూస్:** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను సోమవారం రోజు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకటరామిరెడ్డి అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ అర్చకులు ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజయుడు ప్రత్యేక పూజలు చేశారు . ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు వారికి వివరించారు. అలాగే మార్చి 8వ తేదీన శివరాత్రి సందర్భంగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రోజు అఖండ భజన ను ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. వారం రోజులపాటు నిరంతరంగా అఖండ భజనను బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ఎంతో పవిత్రంగా భజనను చేయడం జరుగుతుందని ఆలయ ఈవో పురంధర్ కుమార్ తెలిపారు. ఈ అఖండ భజనలో ఓం నమశ్శివాయ అనే మంత్రంతో భజనను రాత్రి పగలు అఖండ భజన చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటనారాయణ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి నీలప్ప ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులకు ఆర్థిక సాయం అందించిన డిసిసిబి చైర్మన్ నిజాం పాషా



**మక్తల్,మేజర్ న్యూస్:** ప్రపంచ స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ మహిళా క్రీడలకు ఎంపికైన ఆర్. స్వప్నను తన తమ్ముడు మోహన్ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో బంగారు పథకం సాధించిన మోహన్ ను గుర్లపల్లి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్యాల నిజాం పాషా ఈ నెల 26న తన స్వగృహంలో స్వప్నను , మొహన్ నుఘనంగా సన్మానించి, ఇండియా టీం లో స్థానం సంపాదించిన స్వప్నను అభినందిస్తూ, ఆమె ఖర్చుల నిమిత్తము 15 వేల చెక్కును ఆమెకు అందించి, అంతర్జాతీయ స్థాయిలో మంచిగా ఆడి రాణించాలని, మునుముందు క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని చిట్యాల నిజాం పాషా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం మాట్లాడుతూ చిట్యాల నిజాంపాషకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గత నాలుగు సంవత్సరాలలో క్రీడలకు దాదాపు 1,50,000 వేలు రూపాయలు క్రీడా దుస్తుల కొరకు, క్రీడాకారుల ఖర్చుల కొరకు డిసిసిబి చైర్మన్ చిట్యాల నిజాం పాషా ఆర్థిక సహకారం అందించారని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి. గోపాలం, సి. అమ్రేష్, రమేష్ కుమార్, స్వప్న తల్లి మణెమ్మ, తమ్ముడు మోహన్ పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు అతిథి అధ్యాపకులను మినహాయించాలి : తెలంగాణ సామాజిక సమితి నాయకులు శ్రీరాం నరేష్




**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎన్మన్‌గండ్లలో పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నందున అతిథి అధ్యాపకులను మినహాయించాలి అని తెలంగాణ సామాజిక సమితి జడ్చర్ల అసెంబ్లీ ఇంచార్జి శ్రీరాం నరేష్ జిల్లా మాధ్యమిక విద్యా అధికారులకు విన్నవించారు.ఈ సందర్భంగా కళాశాలలో పలు సార్లు మాస్ కాపీయింగ్ జరుగుతున్న వైనాన్ని, విద్యాభ్యాసం పూర్తిచేసుకొని వెళ్లిన ప్రీవియస్ స్టూడెంట్స్ మరియు ప్రైవేట్ విద్యా సంస్థలు మా దృష్టికి తేవడం జరిగింది.అంతేగాక తాత్కాలిక ప్రాతిపదికన బోధన కొనసాగిస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ సిబ్బంది, భవిష్యత్ అవసరాల కోసం ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కు అయి అనేక అవకతవకులకు పాల్పాడే అవకాశం ఉన్నందున పబ్లిక్ పరీక్షలలో ఎన్మన్ గండ్ల కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ సిబ్బందిని పరీక్షా విధుల నుండి మినహాయించడం.ఎగ్జామ్ రోజు సబ్జెక్టు సంబంధిత లెక్చరర్ కళాశాలలో లేకుండా ఉండడం.తెలంగాణ సామాజిక సమితి నాయకులు శ్రీరామ్ నరేష్ .రామకృష్ణ.సంతోష్ పాల్గొన్నారు.

**IN THE COURT OF THE MACT, JUDGE FAMILY COURT CUM III-ADDL. DISTRICT & SESSIONS JUDGE AT :: MAHABUBNAGAR**
**O.P.No. 58 of 2019**

**Between:**
**B.Ramesh @ Ramulu ...Petitioner**
**And**
**Chitlapally Raju and others ...Respondents**

**NOTICE**

**To**
**Chitlapally Thirupathamma W/o Venkataiah, aged not known but major, occ: Owner of Auto No.TS06UB2194 R/o H.No.1-22, Nacharam Village, Kosgi, Narayanpet Dist., ...Respondent No.2**

**Take notice that the above O.P. filed for compensation under 166 of M.V. r/w rule - 475 of M.V.Ruels, against you and others and it is posted on 07-03-2024 for your appearance, in person or through and advocate, in case you failed to appear before this Hon'ble Court on 07-03-2024 at 10:30 AM, the petition will be decided ex-parte.**

**"By the order of the Court"**
**Sd/- J.RAVIKUMAR**
**Advocate, Mahabubnagar**
**Cell No.9440567616**

సూర్య
www.suryaa.com
మంగళవారం
27 ఫిబ్రవరి 2024

## పాపనాసిశ్వర స్వామి ఆలయంలో అభిషేకం చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**గద్వాల (అల్లంపూర్) మేజర్‌న్యూస్:** దక్షిణ కాశి లోని కోటి ఒక్క లింగాలకు నిలవమైన అల్లంపూర్ పుణ్యక్షేత్రంలో పాపనాసిశ్వర స్వామి ఆలయంలో పూజలు అందుకుంటున్న మరకత మహా శివలింగానికి సోమవారం రోజు రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిషేకం చేశారు. ఈ ప్రాంతంలో కోటి ఒక్క లింగాలు ఉన్న పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు చేయడంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ముందుగా పాపనాసిశ్వర స్వామి ఆలయానికి రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలయానికి రాగా ఆలయ పూజారి రఘు స్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని ఉన్న మరకత మహా శివలింగానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శివలింగానికి ప్రత్యేకంగా అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల విశిష్టతల గురించి ఆలయ అర్చకులు రఘు స్వామి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల పరిధి లోని పోలిక పహాడ్ గ్రామంలో గొల్ల ముంత బండ్డయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు గ్రామానికి చెందిన గొల్ల బుడ్డయ్య మృతి చెందడంతో ఈ విషయాన్ని గోపాల్పేట మండలాల ఇన్చార్జి మందా సత్యశీల రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవ దృకృథంతో ఆ రూపాయలను పంపించగా కాంగ్రెస్ కార్యకర్తలు అందజేశారు.

## మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివ స్వాముల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సిబిఎం ట్రస్ట్ చైర్మన్ ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందంటూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ సంపత్ కుమార్ కే ఇవ్వాలి

### - ఇటిక్యాల మండలం ఎస్సి సెల్ అధ్యక్షుడు భాస్కర్

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ను కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలపై భౌగోళిక ఆర్థిక సామాజిక అంశాలపై అవగాహన మంచి పట్టు కలిగిన విద్యావంతుడు కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని పార్టీ కోసం నిస్వార్థంగా పని చేసిన చేస్తున్న ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎ సంపత్ కుమార్ కే ఇవ్వాలి ఈ మేరకు మండల కేంద్రంలోని విలేకరుల సమావేశం నిర్వహించి డిమాండ్ చేయడం జరిగింది ఈ సమావేశంలో ఎస్సీ సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రామచంద్ర రెడ్డి లీగల్ సెల్ అధ్యక్షుడు లాయర్ యాకోబు బీసీ సెల్ మండల అధ్యక్షుడు బోయరాజు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సంపత్, శేఖర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు విజయ్ పాల్గొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో లోపకారి ఒప్పందం



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య ఆదేశానుసారంగా గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రెస్ నోట్ బిజెపి మరియు బిఆర్ఎస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో లోపకారి ఒప్పందంతో ఎలా ఓడిపోయారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా లోపకరి ఒప్పందంతో ఎన్నికల్లో పాల్గొంటున్నారు. గద్వాల్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థికి 7 వేల ఓట్లు వచ్చినాయి. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎలక్షన్లు ఎలా గెలుస్తామని చెప్పగలుగుతున్నారు జరా ఆలోచించుకోండి. గద్వాల్ నియోజకవర్గం నుంచి బిజెపి పార్టీలో నుంచి నిలబడిన వ్యక్తిని బిఆర్ఎస్ పార్టీ తో లోపకారి ఒప్పందంతో బలి పశువు చేశారు ఇది వాస్తవం కాదా. గత పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎ రోజు కూడా కేసీఆర్ అవినీతి గురించి ప్రశ్నించలేదు ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఇది ప్రజలందరూ గమనిస్తున్నారు. గత అసెంబ్లీ ఎలక్షన్లో ఎలా బిజెపి పార్టీ వ్యక్తిని బలి పశువులు చేశారు రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో కూడా బిజెపి వ్యక్తికి బలిపశువు చేయడం అనేది ఖాయం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూడలేక ఇలాంటి బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీలు లోపకారి ఒప్పందంతో పార్లమెంట్ ఎలక్షన్ లో పాల్గొంటున్నాయి ప్రజలంతా గ్రహిస్తున్నారు. రాష్ట్రంలో ఎలా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాము కేంద్రంలో కూడా ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తున్నది. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్,షేక్ జమల్,,శేటి ఆత్మకూరు లక్ష్మణ, ఆనంద్ గౌడ్,ఎండీ అక్బల్,ఇమనియల్, ప్రతప్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి జిల్లా అధ్యక్షుడు హరీష్



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సమావేశంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ.లిఅయిజ మండల కేంద్రంలో దాదాపుగా ఆరు సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఉన్నతాధికారులు నోచుకోలేదు.అయిజ మండలంలో 1 ప్రభుత్వ జూనియర్ కళాశాల అలాగే 3 ప్రైవేట్ ఇంటర్ కాలేజీలు ఉన్నప్పటికీ దాదాపుగా 800 లేదా 1000 మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం ఇంటర్ పూర్తి చేసుకొని డిగ్రీ చదవడానికి విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడ్డారు.ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు డిగ్రీని అభ్యసించడానికి శాంతినగర్ లేదా గద్వాలకి అలాగే వనపర్తి పెబ్బేర్ మహబూబ్నగర్ వంటి దూరప్రాంతాలకు వెళ్లి విద్యార్థులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ విద్యను అభ్యసిస్తున్నారు.అయితే అమ్మాయిలు అంత దూరం వెళ్లి చదువుకోలేక దగ్గర్లోని ప్రైవేట్ డిగ్రీ కాలేజీలలో ఫీజులు కట్టలేక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లేనందు వలన విద్యను మధ్యలోనే నిలిపియడం జరుగుతుందని ఆయన అన్నారు.వచ్చే సంవత్సరం 2024-25 సంవత్సరం లో అయిజ మండల కేంద్రంలో ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పిడిఎస్యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా మేము డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు చందు జిల్లా చరణ్ సందీప్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## రాతినంది విగ్రహానికి పూజలు చేసిన కమిటీ చైర్మన్ ,విగ్రహ దాత



**గద్వాల (అల్లంపూర్) మేజర్‌న్యూస్:** బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల రవాణా సౌకర్యం కొరకు భక్తులు రోడ్డు మార్గంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నేరుగా ఆలయాల దర్శనానికి రావడానికి రాతి నంది విగ్రహం ఆలయ కమిటీ సూచనల మేరకు దాత రమేష్ కుటుంబ సమేతంగా సోమవారం రోజు బూర్దిపాడు చౌరస్తాలోని నంది విగ్రహానికి పూజలు చేశారు. అలాగే రాతి నంది విగ్రహానికి ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజయుడు ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య కమిటీ సభ్యులు రాతినంది విగ్రహానికి ప్రత్యేకంగా పూజలు చేయడం జరిగిందని చైర్మన్ తెలిపారు. వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అమ్మవారి జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు నంది విగ్రహాల సూచికల ఏర్పాటు సందర్భంగా ఆలయాలకు సులభతరంగా చేరుకోవచ్చని కమిటీ సభ్యులు తెలిపారు. ఇంత పెద్ద భారీ నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయించిన దాత సంగారెడ్డి జిల్లాకు చెందిన రమేష్ ను ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి ఎమ్మెల్యే విజయుడు ప్రత్యేకంగా అభినందించారు. బైరాపురం స్టేజ్ లో కూడా త్వరలోనే మరో దాతతో రాతి నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటనారాయణ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి నీలప్ప తదితరులు ఉన్నారు.

## పోలీస్ జాగిలం రుద్ర, ట్రైనర్స్ రవి, నరేందర్లను అభినందించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట మేజర్ న్యూస్ :** ఐఐటి మొయినాబాద్ సిటిసి ట్రైనింగ్ సెంటర్లో 8 నెలల శిక్షణ ముగించుకుని నారాయణపేట జిల్లాకు వచ్చిన నూతన పోలీస్ జాగిలం రుద్ర ట్రైనర్స్, రవి, నరేందర్ లు, ఆర్ఐ శేఖర్ బాబుతో కలిసి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన జిల్లాలలో నారాయణపేట జిల్లాకు చెందిన పోలీస్ జాగిలం రుద్ర కు రెండు గోల్డ్ మోడల్స్, ట్రైనర్స్ రవి, నరేందర్ లకు బెస్ట్ ట్రైనర్ అవార్డులు మన జిల్లా కు మొదటి స్థానం రావడం వాటిని తెలంగాణ రాష్ట్ర డిజిపి రవి గుప్త ఐపీఎస్ చేతుల మీదుగా తీసుకున్నందున ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఇకపై హత్యలు, దొంగతనాలు జరిగే వాటిపై మరింత లోతుగా పరిశోధన చేసి హంతకులను, దొంగలను పట్టుకోవాలని అధికారులకు తెలిపి ప్రతి రోజూ పోలీసు జాగిలాలకు క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వాలని, వాటితో కస్మికంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహేష్, ఆర్ ఐ శేఖర్ బాబు, పోలీసు జాగిలం రుద్ర, ట్రైనర్ కానిస్టేబుల్స్ రవి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువజాగృతి ఫౌండేషన్ తరపున పదో తరగతి విద్యార్థుల అవగాహన సదస్సు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు పదవ తరగతి విద్యార్థుల అవగాహన సదస్సును యువజాగృతి ఫౌండేషన్ వారు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం కాలంశం నందు విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థితికి వెళ్లడానికి ఏర్పరచుకోవాల్సినటువంటి లక్ష్యాలను గురించి మోటివేషనల్ ట్రైనర్ ఊరుకొండ శెట్టి మరియు మోక్ష శెట్టి వివరించారు. మధ్యాహ్న కాలాంశం నందు పదవ తరగతి విద్యార్థుల అన్ని సబ్జెక్టుల యొక్క నిపుణులచే వార్షిక పరీక్షలపై అవగాహన మరియు పరీక్షా మెళకువలను గురించి వివరించడం జరిగింది. 10 జిపిఎ, 100 శాతం ఉత్తీర్ణత కొరకు పాటించాల్సిన నియమాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ, మరికల్ మండలాలకు సంబంధించిన సుమారు 850 మంది 10 వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో యువ జాగృతి చైర్మన్ మధుసూధన్ రెడ్డి, నారాయణ పేట జిల్లా డి వై ఎస్ ఓ శెట్టి వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రమేష్, విషయ నిపుణులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మోపా నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శిగా చిన్నమోని రమేష్ ముదిరాజ్



**తిమ్మాజిపేట, మేజర్ న్యూస్:** ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మోపా. రిజిం 507/2020) నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శిగా తిమ్మాజీపేట మండలం పుల్లగిరి గ్రామానికి చెందిన శ్రీ చిన్నమోని రమేష్ ముదిరాజ్ ను నియమించినట్లు మొపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 60లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ కులస్తులు సరైన రిజర్వేషన్లకు నోచుకోవడం లేదని వెంటనే ప్రస్తుతం ఉన్న బీసీ–డీ గ్రూపు నుండి బీసీ–ఏ గ్రూపులోకి మార్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు జిల్లా జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన మోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ కి రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణిలో 28 పిర్యాదులు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా అధికారులు. సోమవారం కలెక్టరేట్ భవనంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఫిర్యాదుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడంతో వాటిని సంభందిత శాఖ అధికారులకు అందజేశారు. అధికారులు స్వీకరించిన 28 ఫిర్యాదులలో 17 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, వెటర్నరీ, మున్సిపల్ శాఖలకు రెండేసి చొప్పున ఫిర్యాదులు రాగా, మిషన్ భగీరథ, ఆర్ అండ్ బి, లేబర్,పోలీస్, డిటిడిఓ, భూముల సర్వే, గనుల శాఖలకు ఒకొకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని జిల్లా అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో దేవ సహాయం, స్పెషల్ అదనపు కలెక్టర్ కేఎల్ఐ అరుణ రెడ్డి, డిపిఓ కృష్ణ, సి పిఓభూపాల్ రెడ్డి, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్స్,పోటీ విజేతలకు బహుమతులు అందజేత



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో కురుమూర్తి రైల్వే స్టేషన్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ప్రారంభం సందర్భంగా , విద్యార్థులకు ఉపన్యాసం ,వ్యాసరచన , డ్రాయింగ్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కౌకుంట్ల విద్యార్థిని, విద్యార్థులకు, వ్యాసరచన, ఉపన్యాసం, డ్రాయింగ్స్, నిర్వహించి బహుమతులు అందజేసిన కౌకుంట్ల రైల్వే స్టేషన్ మాస్టర్ షేక్ అబ్దుల్ బాసీత్. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు శ్యాం ప్రసాద్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి చిన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి చిన్నారెడ్డి నీ వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి.



# సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మిక వేత్త

### - సేవాలాల్ ఆలయ నిర్మాణాభివృద్ధికి తోడ్పాటు అందిస్తా - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** సంత్ సేవాలాల్ మహారాజ్ దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త అని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం శ్రీ సంత్ సేవాలాల్ 285 వ జయంతి ఉత్సవాలను లింగాలలో ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా బావోజీలు, మహిళలు, యువకులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ను స్వాగతం పలుకుతూ చేపట్టిన భారీ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగి మేరమ్మ ఆలయానికి చేరుకుంది. సాంప్రదాయ పద్ధంగా మహా భోగ్ బండారును సమర్పించిన అనంతరం ఆయన మేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారుల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడని, బంజారుల భగవాన్ స్వరూపుడైన సంత సేవాలాల్ గొప్ప సంఘ సేవకుడని ఆయన చేసిన సేవలను కొనియాడారు. బంజారాల సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు ఎంతో గొప్ప వైనవని, ప్రత్యేకమైనవని అవి అంతరించిపోకుండా ప్రతి బంజారా గిరిజన బిడ్డ సేవలాల్ బోధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి కు బంజారుల పట్ల అపారమైన గౌరవం ఉందని అందుకే సేవలల్ జయంతిన సెలవు ప్రకటిస్తూ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి లంబాడి గిరిజనుల పట్ల ప్రేమను చాటుకున్నారని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ ప్రజా పరిపాలన ను కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్నదని అన్నారు. అభివృద్ధి ఫలాలు బంజారా గిరిజన బిడ్డలకు అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. బంజారా అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేస్తూ వారి అభ్యున్నతికి అండగా ఇస్తున్నదని అన్నారు. అనంతరం ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన 2కే రన్, పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నేజమ్మ, మద్దిమడుగు పీఠాధిపతి జయరాం గురుస్వామి, డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ లాల్ ,రాజు, శంకర్ రాథోడ్, మోతిరామ్, డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, కిషన్ నాయక్ ,రాంజీ, బద్రు, హనుమంతు నాయక్, గోపాల్, రఘుపతి రాథోడ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోని అంగన్వాడీ హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** అంగన్ వాడి హెల్పర్ల కు ప్రమోషన్ ఇవ్వాలని కోరుతూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు సి ఐటీయూ ఆద్వర్యంలో ధర్నా చేశారుఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఐ సి డి ఎస్ లో 9 అంగన్వాడి పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తే వెంటనే భర్తీ చేస్తామని ప్రకటించింది అన్నారు కానీ అంగన్వాడి హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం విద్యార్హత ఎస్ఎస్సి ఉన్నదానిని ఇంటర్ కు మార్చారు దీనివల్ల అనేక సంవత్సరాల తర్వాత వస్తున్న కాళీ పోస్టుల భర్తీ ద్వారా వచ్చే ప్రమోషన్స్ సౌకర్యానికి ఎక్కువ మంది అంగన్వాడి హెల్పర్లు దూరమయ్యే ప్రమాదం ఏర్పడింది అంగన్వాడి హెల్పర్లు ప్రభుత్వం చేసిన నిర్ణయం వల్ల రాష్ట్రంలోని అంగన్వాడి హెల్పర్లు తీవ్రంగా నష్టపోతుందన్నారు ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని పాత పద్ధతిలోని ప్రమోషన్ సౌకర్యాలు కల్పించాలని ప్రమోషన్ వయస్సు 40 సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటివరకు విద్యారత ఎస్ఎస్సి పెట్టి ఉన్నపలంగా రెగ్యులర్ ఇంటర్ ఉండాలంటే ఎలా సాధ్యమైతుందని అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు సేవలందించే హెల్పర్స్ రెగ్యులర్ ఇంటర్ ఎలా చేస్తారు ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైనదిగా లేదని ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ఎస్ఎస్సి అర్హత ప్రకారమే హెల్పర్లకు ప్రమోషన్ ఇచ్చారని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య జిల్లా కన్వీనర్ జి అశోక్ నాయకులు సరితా కృష్ణవేణి లక్ష్మీ స్వప్న వెంకటమ్మ భారతమ్మ అలివేల తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా 365 రోజుల అన్నప్రసాద వితరణ కార్యక్రమం

### - కేవలం 3116/- రూపాయలు చందా మాత్రమే తీసుకుని 200 మందికి అన్నప్రసాదా వితరణకు శ్రీకారం ట్రస్ట్ నిర్వాహకులు,
### - ప్రతిరోజు స్వచ్ఛందంగా సహాయసహకారాలు అందిస్తున్న సేవకులు,
### - భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో నిర్వహిస్తామన్న నిర్వాహకులు,



**గద్వాల టౌన్ :** దాతల సహకారం, నిర్వాహకుల సమన్వయం తో గద్వాల ప్రభుత్వ వైద్యశాలలో గద్వాల పట్టణం నది అగ్రహారంలో కొలువైన గద్వాల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాదా వితరణ కార్యక్రమం నేటితో సంవత్సరకాలం పూర్తి చేరుకుందని గద్వాల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ మరిడీ శ్రీకాంత్ మరియు సభ్యులు తెలిపారు, గద్వాల ప్రభుత్వ వైద్యశాల నందు కేవలం 3116 రూపాయల మాత్రమే తీసుకొని దాతల పేరుతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టి నేటికీ 365 రోజులు పూర్తి చేసుకొన్న సందర్భంగా అన్నప్రసాద వితరణ సేవ వార్షికోత్సవంను కన్నుల పండుగగా నిర్వహించారు, ఇందులో ప్రత్యేకంగా నిర్వాహకులు భక్తులు, ఆసుపత్రిలో ఉన్న రోగులకు, రోగుల బంధువులకు ప్రత్యేకంగా బక్ష భోజనము ఏర్పాటు చేశారు, గడిచిన సంవత్సరం పాటు నిర్వహణ కమిటీ సత్సంకల్పంను గద్వాల జిల్లా ప్రజలు ఆదరించి ఈ అన్నప్రసాద నారాయణ సేవను దిగ్విజయంగా కొనసాగేందుకు స్పందించిన ప్రతిఒక్క దాతలకు, స్వచ్ఛందంగా ప్రతిరోజు సేవ చేసిన సేవ తత్పరులకు, బియ్యం దాతలకు, ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, దాతలు మరియు సహకారం అందించిన వారి కుటుంబాలకు భగవంతుడి అనుగ్రహంతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని నిర్వాహకులు ప్రార్థించారు, రానున్న రోజుల్లో కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగించడానికి దాతలు పూర్తి సహాయ సహకారాలు అందించి అన్నప్రసాద వితరణను కొనసాగేవిధంగా సహాయసహకారాలు అందించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో అన్నదానం ట్రస్ట్ చైర్మన్ మరిడి శ్రీకాంత్, సభ్యులు బాలాజీ, మోది వెంకటరమణ, చిలుకూరి వెంకటేష్, పూజారి కేశవ్, పత్తి శ్రీహరి, పచ్చి పులుసు సాయిరాం, శిలా అశోక్, మేడిశెట్టి కృష్ణ ,నాయకి రమేష్, కిషోర్ కుమార్, కొత్త అరవింద్ మరియు స్వచ్ఛందంగా సేవ అందించే చిలుకూరి విజయలక్ష్మి, నాగరాజు, పుల్లయ్య గౌడ్, కొండపల్లి మధు, ప్రసాద్, నటరాజ్, గజేందర్ రెడ్డి, బిల్లకంటి హరినాథ్, పత్తి రత్నాకర్, వెంకటేష్, విశ్వనాథమయ్య, దాస్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు, మేజర్‌న్యూస్:** చెలిమిళ్ళ కు చెందిన సింగిల్ విండో డైరెక్టర్ నాగిరెడ్డి నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన వెంట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి పెబ్బేరు మునిసిపల్ వైస్ ఛైర్మెన్ కర్రె స్వామి పెబ్బేర్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మల్లపురెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి వనం రాములు బి ఆర్ ఎస్ నాయకులు ఎద్దుల సాయినాథ్ వెంకటేష్ కౌన్సిలర్లు గోపి బాబు చిన్నఎల్లారెడ్డి పాల్గొన్నారు.

## అన్నచేతిలో తమ్ముడి హతం



**తిమ్మాజిపేట మేజర్‌న్యూస్:** తాతల నాటిపలంగి పీటే (మంచం)కోసం గొడవపడి తమ్ముడిని హత్య చేసిన సంఘటన తిమ్మాజిపేట మండలంలోని పుల్లగిరి గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోలీసుల కథనం మేరకు పుల్లగిరి గ్రామానికి చెందిన సత్తయ్య, అంజయ్య(30) అన్నదమ్ములు. వేర్వేరుగా కాపురముం టున్నారు. వీరు రాత్రి పలంగి పీటే (మంచం) నాకంటే నాకే కావాలంటూ దూషించుకుంటూ గొడవపడ్డారు. పక్కనే ఉన్న రాడు తో సత్తయ్య తనతమ్ముడి అంజయ్య తలపై బాదడంతో అక్కడికక్కడే కుప్పకూలాడు. ఇరుగుపొరుగువారు వెళ్లి పరిశీలించేసరికి మృతి చెంది ఉన్నాడు. అదే రాత్రి సత్తయ్య నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి లొంగిపోయాడు. సీఐ కనకయ్యగౌడ్, ఎస్సై భాస్కర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జడ్చర్ల ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సుంకరి సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు. మృతుడికి భార్య ఓ కుమారుడు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గ్రామ పంచాయతీ వర్కర్ మృతి



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పద్మన్నపల్లి గ్రామ పంచాయతీలో కార్మికుడుగా పని చేస్తున్న నేణావత్ స్వామి (47) సోమవారం లింగాల సమీపం లోజరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నేనావత్ స్వామి పద్మన్నపల్లి గ్రామ పంచాయతీ సంబంధించినపని నిమిత్తం ద్విచక్రవాహనంపై లింగాలకు వచ్చి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఎస్సీ కాలని దాటిన తర్వాత వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్ళడంతో కింద పడి తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య శంకరమ్మ గత 8నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేటకు తరలించారు. పంచాయతీ కార్మికుడి మృతి పట్ల కార్యదర్శి భానుచందర్, మాజీ సర్పంచ్ దేవి, తోటి కార్మికులు ప్రఘధ సానుబూతిని ప్రకటించారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు కేటాయించాలి

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బార్

**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోకొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని, ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూమ్ లను అర్హులకు వెంటనే కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బార్ డిమాండ్ చేశారు. జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో దాదాపు 15 వేల రేషన్ కార్డు మంజూరైన ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని, నూతన ప్రభుత్వం గతంలో మంజూరైన వారితో పాటు ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్న వారికి రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఆయన విన్నవించారు. ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు కరెంటు, ఇతర సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు అవసరం అవుతుందని, గ్రామ వార్డు సభ్యులందరూ గుర్తించాలని ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో డబల్ బెడ్ రూమ్‌లు, చిట్యాల శివార్లో పెద్దగూడెం శివార్లో పీర్లగుట్ట, రాజపేట శివారులలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారికి వెంటనే ఇండ్లు ఇవ్వాలని అన్నారు. మంచినీటి వసతి, కరెంటు, డ్రైనేజీ, సిసి రోడ్లో నిర్మాణం చేయాలని జిల్లా మంత్రికి ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో చాలా గ్రామంలో పట్టణంలో కొన్ని ప్రాంతంలో మంచినీటి ఎదురవుతుందో కావాలా మంచినీటి సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## మామిడి రైతులకు అవగాహన

**వీపనగండ్ల(మేజర్ న్యూస్)** :వీపనగండ్ల రైతు వేదికలో మంగళవారం మామిడి రైతులకు అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు సోమవారం కొరమండల్ కంపెనీ టీఎం సభ్యులు తెలిపారు. మామిడిలో సస్య రక్షణ చర్యలపై నిర్వహిస్తున్న అవగాహనా సదస్సుకు పాలెం కెవికె శాస్త్రావేతలు. ఉద్యానవన శాఖ అధికారులు హాజరుతారని మామిడి రైతులు హాజరై సందేహాలను నివృత్తి చేసుకోవాలని వారు సూచించారు.

# తెలంగాణ భూదాన్ బోర్డు ఏర్పాటు చేయాలి

### - భూదాన్ భూములను పరిరక్షించాలి - ఆర్.శంకర్ నాయక్ డిమాండ్



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** మహబూబ్ నాగర్ జిల్లా సర్వోదయమండలి జిల్లా మహాసభలు సోమవారం జిల్లా అధ్యక్షులు రాము అధ్యక్షతన జిల్లా కేంద్రంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా సర్వోదయమండలి రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్ ,ఉమ్మడి జిల్లా ఇంచార్జీ వై.గిరిప్రసాద్ హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ , తెలంగాణ భూదాన్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ అన్యాక్రాంతమైనటువంటి భూదాన భూములను కాపాడాలని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి భూదాన భూములను నిజమైన లబ్ధిదారులకి పంపించేయాలని వారు కోరారు.రాష్ట్రంలో ఈ జిల్లాలో,లక్షల విలువ చేసే భూదాన్ భూములు కబ్జాలకు గురి అయిన పటించుకొను వారు లేరని,అట్టి భూములపై వ్యాపారం చేస్తున్న పట్టించుకోను వారు లేరని అన్నారు.వాటిని పరిరక్షించుటకు కార్యాచరణ రూపొందించిన వెంటనే ఆందోళనలకు సిద్ధం కావాలని పిలుపనిచ్చారు. గత ప్రభుత్వం భూదాన్ బోర్డును రద్దుచేసి భూదాన భూముల విషయంలో ఇష్టానుసారంగా వ్యవరించింది. భూదాన్ భూముల విషయంలో అక్రమాలకు పాల్పడింది. గాంధీగారు, వినోబాబావే ఆశయాలను నీరుగార్చిందన్నారు. నిరుపేదలైనటువంటి పేదలకు భూమిని ఇవ్వాలనే ఆశయాను నీరుగార్చి .భూమిని దానం చేసినటువంటి వారి ఆశయాలకు తూట్లు పొడిచిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే భూదాన్ బోర్డును ఏర్పాటు చేసి నిజమైన లబ్ధిదారులకు భూదాన భూములను పంపిణీ చేయాలని కోరారు. మహబూబ్ నగర్ జిల్లా సర్వోదయ మండలి నూతన అధ్యక్షుడు రాము, ఉపాధ్యక్షుడిగా కోటకద్ర నరసింహ,రాజు కుమార్. ప్రతినిధి ఆర్ .బాలరాజు. ప్రధాన కార్యదర్శి: యాదయ్య, కార్యదర్శులుగా నరహరి, ఇందిరా ప్రియదర్శిని కోశాధికారిగా లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సుదర్శన్, మల్లిఖార్జను, అనిల్, రవి, మహేందర్ తో పాటు 15 మంది జిల్లా కార్యవర్గంను నూతనంగా ఏకగ్రవంగా ఎన్నుకొన్నారు.

## నియంత నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి - సిపిఐ నేతలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** హక్కుల కోసం పోరాడుతున్న రైతులను పొట్టన పెట్టుకుంటున్న నియంత నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దదించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాబర్ట్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అబ్రహం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీహరి పిలుపునిచ్చారు. సోమవారం వనపర్తి అంబేద్కర్ చౌక్ లో ఢిల్లీలో పంటలకు కనీస మద్దతు ధర కావాలని , పంటలకు కనీస మద్దతు ధర చట్టం కోసం పోరాడుతున్న రైతులకు మద్దతుగా సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నల్ల సాగు చట్టాలపై 13 నెలల పోరాటంలో 750 మంది రైతులు చనిపోయారన్నారు. చర్చలు జరిపి డిమాండ్లు నెరవేరుస్తామని సమ్మె విరమింపజేసిన ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందన్నారు. రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయలేదని విమర్శించారు. ఫిబ్రవరి 13 నుంచి పంటకు కనీసం మద్దతు ధర చట్టం తేవాలన్న డిమాండ్ తో ఛలో ఢిల్లీ పిలుపునిచ్చిన రైతులపై కాల్పులు జరిపి ఒక రైతు ప్రాణాన్ని బలిగొందన్నారు. మరో రైతు గుండెపోటుతో మరణించారన్నారు. రైతు ఉద్యమం సాగకుండా హర్యాన ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాలను స్తంభింప చేసిందని ఇది దుర్మార్గ ప్రజా వ్యతిరేక చర్య అని ఖండించారు. పంటకు కనీస మద్దతు ధర చట్టం తెచ్చే వరకు పోరాడాలని, సిపిఐ మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఎకరాకు పంట రుణం లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. స్వామినాథన్ చెప్పినట్లు ఎకరాకు రైతు పెట్టుబడి డబ్బుకు అదనంగా 50% కలిపి పంట మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళావతమ్మ, జె చంద్రయ్య, శ్రీరామ్, అబ్రహం ,రాబర్ట్ ,శ్రీహరి, శ్యాంసుందర్, వంక గోపాల్, రమేష్, రవీందర్ ,భాస్కర్, రాజనగరం కృష్ణయ్య, మల్లేష్ ,కుతుబ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ప్రతి ఫిర్యాదు చట్ట ప్రకారం పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ రితిరాజ్ ఐపీఎస్



**గద్వాల మేజర్ న్యూస్:** పోలీస్‌స్టేషన్‌లకు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్ట ప్రకారం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రితిరాజ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవేన్స్ డే కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 07 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులలో భర్త వేదింపులకు, ఇతరుల వేదింపులకు సంబందించి, దొంగతనం సంఘటన గురించి, వడ్ల వ్యాపారి రైతుల నుండి వడ్లు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వక పోవడం గురించి, భూ వివాదాలుమరియు ఇతర అంశాల గురించి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్దాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# ఏడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

### - తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాలలోని పారిశుద్ధ్య కార్మికులకు ఏడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం పారిశుద్ధ్య కార్మికులు కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి, ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలోని ఆత్మకూర్ ,ఖిల్లా ఘనపూర్, రేవల్లి, వీపనగండ్ల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో శానిటరీ, భద్రత నిర్వాహణ టెండర్లను ఆంధ్ర రాష్ట్రానికి చెందిన వెంకటయ్య సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీకి కట్టబెట్టారని , దాదాపు ఏడాదిన్నర కాలంగా వెంకటయ్య ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు నెలల తరబడి పెండింగ్లో ఉంచుతున్నారని, ప్రస్తుతం దాదాపు 7 నెలలుగా వేతనాలు చెల్లించకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వెంకటయ్య సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ అక్రమాలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని, పెండింగ్లో ఉన్న ఏడు నెలల వేతనాలు తక్షణమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్, ఘనపూర్, రేవల్లి, వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రం పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికులు మోహన్,సత్తార్,సాయి కృష్ణ,మునీందర్,నాగయ్య, భీమయ్య, పార్వతమ్మ, చిన్నమ్మ, నాగమ్మ నజమా బేగం, భాగ్యమ్మ, సత్యవతి, లక్ష్మీ, దేవమ్మ, నారాయణమ్మ, అరుణ, ఇందిరమ్మ, బాలకృష్ణ, శేషమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చేత కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ : తాసిల్దార్ సింధుజ

**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండలం సంబంధించిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి నారాయణ పేట నియోజవర్గ శాసనసభ్యులు డా.పర్ణికరెడ్డి హాజరవుతారు. లబ్ధిదారులు అందరూ తప్పకుండా వచ్చి చెక్కులు తీసుకుపోవాలని ధన్వాడ తాసిల్దార్ సింధుజ తెలిపారు.

## షాపుల వేలానికి దరఖాస్తుల ఆహ్వానం : ఎంపీడీవో సుదర్శన్

**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గల రెండు షాపుల వేలానికి దరఖాస్తు చేసుకోగలరని ఎంపీడీవో సుదర్శన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలోని షాప్ నెంబర్ 4 , షాప్ నెంబర్ 8 షాపులు ఖాళీ అయ్యాయని, ఈ షాపులకు బహిరంగ వేలం తేదీ 04-03-2024 సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పై వేలమునకు దరఖాస్తులు తేది 27-03-2024 నుండి 02-03-2024 సాయంత్రం 5 గంటల వరకు మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. షాప్ నెంబర్ 4 ధరావత్తు సొమ్ము రూ.50వేలు దరఖాస్తు రుసుము రూ.500 , షాప్ నెంబర్ 8 దరావత్తు సొమ్ము రూ.1లక్ష 50వేలు దరఖాస్తు రుసుము రూ.500 ఈ ధరావతు సొమ్మును ఎంపీడీవో, ఎంపీపీ వనపర్తి పేరిట బ్యాంకు డిడి తీసి దరఖాస్తుతో పాటు సమర్పించాలని తెలిపారు. ఈ వేలం రద్దు పరచుట వాయిదా వేయుటకు పూర్తి అధికారం ఎంపీడీఓకు ఉందన్నారు.

## పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఐఎఫ్టియు వినతి



**పాలమూరు మేజర్‌న్యూస్:** జిల్లాలో గ్రామపంచాయతీలో పని చేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్లకు గత ఎనిమిది నెలల నుంచి వేతనాలు ఇవ్వడం లేదని, తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐఎఫ్టియు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ రవి నాయక్ కు వినతిపత్రం ఇచ్చారు వినతి పత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు దేవదానం, సాంబశివుడు వెంకట రాములు పెంటయ్య ఖాదర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## అడిషనల్ ఎస్పీకి ఘన సన్మానం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా వరంగల్ జిల్లా అడిషనల్ ఎస్పీ రాగ్యా నాయక్ వారి స్థానం నుంచి రిలీవ్ అవుతూఅడిషనల్ ఎస్పీగా నల్లమల్ల రవి గారికి బాధ్యతలు అప్పగించడం జరిగింది. అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నల్లమల్ల రవిని జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ మర్యాదపూర్వకంగా వారిని. కలిసి పుష్పగుచ్చం ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలిపి ఘన స్వాగతం పలికారు. ఇట్టి కార్యక్రమంలో ప్రతాపగిరి ప్రసాద్ దండుగుడుం ఉపేందర్ చంద రాజేందర్ మస్నా కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని పాలమూరు చౌరసాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరిగిన రాంనగర్ తండాకు చెందిన సాయిని సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పరామర్శించారు, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు, ఆయన వెంట చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరస్థుల నుంచి జాగ్రత్త

**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలోని పైపాడులో సోమవారం రాత్రి పైపాడు గ్రామ ప్రజలతో శాంతినగర్ ఎస్సై సంతోష్ మాట్లాడుతూ ఊర్లోని గ్రామ ప్రజలకు యువకులకు సైబర్ క్రైమ్, వాట్సాప్ ద్వారా జరిగే మోసాలు, బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నాము ఓటీపీ చెప్పండి అని ఫోన్ చేస్తే ఎవరికి ఓటిపి మెసేజ్ చెప్పవద్దు అని ,న్యూడ్ వీడియో కాల్స్ ద్వార జరిగే మోసాలను గురించి, యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ గురించి, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని,వాహనాలకు సంబంధించిన అన్ని కాగితాలు ఉండాలని, లేబర్లు పోరుగూరికి వెళ్ళడానికి పరిమితి కి మించి ఎక్కించుకోరాధని, టు వీలర్ వాహనాల మీద ముగ్గురు ప్రయాణం చేయకూడదని, చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చి బయటకు పంపకూడదని, ప్రజలు బయటికి వెళ్లినప్పుడు హెల్మెట్ ధరించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు ఇచ్చారు. ఊర్లో ఇలాంటి గొడవలు పెట్టుకోకుండా ఏవైనా సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకుని లేదా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు ఇచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజా వర్ధన్ రెడ్డి, మస్తాన్, మనోహర్, నరసింహ పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**కృష్ణ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేదింటి ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. కృష్ణ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సోమవారం కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని ఆయా గ్రామాల అర్హులైన లబ్ధిదారులకు 121 కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మీ కొండంత భరోసా అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే బాధ్యత మాపై ఉందన్నారు. అనంతరం అమృత భారత్ రైల్వేస్టేషన్ కార్యక్రమంలో భాగంగా పిఎం నరేంద్ర మోడీ వర్చువల్ గా నిర్వహించే రోడ్డు ఓవర్ బ్రిడ్జి %డ% అండర్ పాస్ ల ఓపెన్ గెట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎడి ఇఎన్, రాయచూర్ శ్రీదర్ బాబు, రైల్వే శాఖ అధికారులు ఎమ్మెల్యే కు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణిమ పాటిల్, మండల తహశీల్దార్ దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్ రెడ్డి,గిర్దవార్ అమర్నాథ్ రెడ్డి, మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్, మాగనూర్ అద్యక్షులు ఆనంద్ గౌడ్ ,యువజన అధ్యక్షులు పల్లె సురేష్, వీరేంద్ర పాటిల్, అబ్దుల్ ఖాదర్,శ్రీనివాసులు, శివకుమార్, సద్దాం హుస్సేన్,ఆంజనేయులుగౌడ్, మహేష్,నాగప్ప, రమేష్,సినియార్ నాయకులు,ఆయా గ్రామాల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ రాజు



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ రాజు పేర్కొన్నారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నాగవరం ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో బాలల హక్కులు వారి రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ రాజు మాట్లాడుతూ బాల బాలికలు తప్పనిసరిగా చదువుకోవాలని వారి చదువుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని కోరారు. అదే విధంగా మధ్యలో బడి మానేసి బడి బయట ఉన్న ఉన్న విద్యార్థులను గుర్తించి వారిని తిరిగి పాఠశాలలకు వెళ్లే విధంగా చూడాలని అలాంటి వారు ఎవరైనా ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. 18 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే వారు చట్ట ప్రకారం చర్యలకు గురవుతారని, 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయికి 21 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అబ్బాయికి వివాహం చేసిన వారిపై బాల్య వివాహ చట్టం ప్రకారం వివాహం జరిపించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వరూప కౌన్సిలర్ ఐసిపిఎస్ జీవిత ఐసిపిఎస్ సోషల్ వర్కర్ బాలరాజు చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ అమర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం, ధ్వజస్తంభ ప్రతిష్ట



**లింగాల, మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని పాత రాయవరం గ్రామంలో శ్రీ పబ్బతి అంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ ప్రారంభోత్సవంలో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు సోమవారం భక్తులు తిలకిస్తుండగా వేద పండితులు అత్యంత వైభవంగా సాంప్రదాయ రీతిలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామం సస్యశ్యామలంగా ఉంటూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఆలయ కమిటీ అధ్యక్షులు పసుపుల శివయ్య దంపతులు, 2 లక్షల 55 వేల రూపాయలు వ్యయంతో ధ్వజస్తంభం ఏర్పాటు చేయించిన ధ్వజస్తంభ దాత రాయవరం వాస్తవ్యులైన ఉల్లంగుండ్ల రాజు దంపతులతోపాటు ఇతర భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిష్టపనచార్యులు దైవాజ్ఞ కృష్ణమోహన్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య మంటప ఆధారిత పూజ, హెూమములు, యంత్ర ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట ,బలిహరణములు ,మహా మంగళహారతి తదితర పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతిష్టానంతరం ప్రతిష్టకు వచ్చిన వారితో గ్రామంలో ఎక్కడ చూసిన కోలాహలం కనిపించింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు గుమ్మడికాయలు, కొబ్బరికాయలు కొట్టి పసుపు, కుంకుమ, నిమ్మకాయలు సమర్పించి కర్పూర హారతి ఇచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలలో పాల్గొనేందుకు దూర ప్రాంతాలలో ఉన్న బంధు మిత్రులు తరలి రావడంతో గ్రామంలో పండుగ వాతారవాతావరణం నెలకొంది. ప్రతిష్ట కమిటీ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మాకం తిరుపతయ్య, జగపతిరావు, వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్ ఆలయ కమిటీ అధ్యక్షులు పసుపుల శివయ్య, ధ్వజస్తంబదాత ఉల్లంగుండ్ల రాజు, లక్ష్మీనారాయణ, శివకృష్ణ, ఆనందు, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సేవ్య నాయక్, మల్లికార్జున్, ఆంజనేయులు గౌడ్, బాలకృష్ణ, మల్లయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ఆలయ ఈవో అర్చకులు



**గద్వాల (అల్లంపూర్) మేజర్ న్యూస్:** మార్చి ఎనిమిదో తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దక్షిణ కాశీలోని బాల బ్రహ్మేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో జరగబోయే మహాశివరాత్రి వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖలను సోమవారం రోజు ఆలయ ఈవో పురేందర్ కుమార్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకుడు డిండిగల ఆనంద్ శర్మలు హైదరాబాద్ లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి యనుమల రేవంత్ రెడ్డి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖలను శాలువలతో సన్మానించారు. అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి దక్షిణ కాశిగా పిలవబడే బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు ఈ పుణ్యక్షేత్రంలో ఉన్నాయని ఈ పుణ్యక్షేత్రంలో మార్చి 8వ తేదీన జరగబోయే మహాశివరాత్రి వేడుకలలో కుటుంబ సమేతంగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే కేఐసిసి సంపత్ కుమార్ ఆలయ యువ పురంధర్ కుమార్లు ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కరించాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి ఆయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డిఓ కార్యాలయం ఏవో కి వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ ఐసిడిఎస్ లో 9వేల అంగన్వాడి ఉద్యోగాల పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు, రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు 70 వేల మంది ఉన్నారని అందులో సగం మంది ఆయాలు రాష్ట్రంలో పనిచేస్తున్నారని అన్నారు. ఐసిడిఎస్ పట్ల ఎలాంటి అవగాహన లేని ప్రజల నుండి కొత్తగా వచ్చే వారికి, 40 సంవత్సరాల పైగా ఐసిడిఎస్ కేంద్రాలలో పనిచేస్తున్న వారికి ఇద్దరికీ ఏ తేడా లేకుండా ఒకే రకమైన విద్యార్హత ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయడం అత్యంత అన్యాయమన్నారు, ప్రమోషన్ అంటేనే కార్మికులు పనిచేసిన కాలాన్ని సీనియారిటీని పరిగణలోకి తీసుకోవాలని దీన్నే కులబద్ధగా చూడాలని అంతే తప్ప కీలకమైన ఈ అంశాలను పక్కనపెట్టి విద్యార్హతను ముందుకు తేవడం అంటే అంగన్వాడీ హెల్పర్లుకు అన్యాయం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మీసాల వెంకటయ్య, అంగన్వాడి యూనియన్ నాయకురాలు చంద్రకళ, మున్ని, నాగమ్మ, రాధా, సుభద్ర ,రాములమ్మ, శారద, సంతోష, జంగమ్మ, లక్ష్మమ్మ, పద్మ, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం
27 ఫిబ్రవరి 2024

## పేదింటి ఆడబిడ్డల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,మేజర్ న్యూస్:** పేదింటి ఆడబిడ్డల సంక్షేమం కోసమే సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మఖ్తల్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో 181 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ప్రభుత్వం మారినా పేద ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న పథకాలను ఏమాత్రం ఆపలేదని, ప్రస్తుతం కొనసాగిస్తున్నామని, రాబోయే రోజుల్లో లక్షా 116 రూపాయలకుతోడు హామీ ఇచ్చిన విధంగా తులం బంగారం సైతం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వీటితోపాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఆరుగ్యారెంటీలను ఖచ్చితంగా అమలుచేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణరాజ్, మండలాధ్యక్షుడు గణేశ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవికుమార్, సీనియర్ నేతలు కోళ్లవెంకటేశ్, కట్టా సురేశ్ గుప్తా, మాగనూరు మండలాధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కావలి ఆంజనేయులు, మందుల నరేందర్, నూరుద్దీన్, అబ్దుల్ రెహమాన్, ఫయాజ్, వాకిటి శ్యామ్, వాకిటి హన్మంతు, కల్లూరిగోవర్దన్, వార్డ్ కౌన్సిలర్లు మొగులప్ప, చీరాల సత్యనారాయణ, భూత్పూర్ జనార్దన్ గౌడ్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి దామరగిద్ద మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సోమవారం వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియుషాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాల్ రెడ్డి బసుదే లక్ష్మణ్ శరణ్ నాయక్ ఖాజా విండో చైర్మన్ ఈదప్పఅధికారులు తహసిల్దర్ జయారాములు అయ గ్రామాల నాయకులుపాల్గొన్నారు.

## ఎల్ఓసి లెటర్ అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మల్దకల్ మండలం పరిధిలోని అమరవాయి గ్రామానికి చెందిన బేబీ మేఘనకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.1.50 లక్షలు మంజూరయ్యాయి. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎం.పీ రాములు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి లెటర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఎంపీపీ రాజారెడ్డి, కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, ఎంపీటీసీ గోపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తూం కృష్ణ రెడ్డి, వీరేష్ గౌడ్ మహేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మీసేవ కేంద్రాల ఏర్పాటుకు మౌఖిక పరీక్ష

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా లో నూతనంగా ఏర్పాటు చేయబోయే నాలుగు మీసేవ కేంద్రాలకు కలెక్టర్ భవనంలోని అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో కమిటీ ఆధ్వర్యంలో మౌఖిక పరీక్షను నిర్వహించారు. జిల్లాలో ని వంగూరు మండలంలో గల కొండారెడ్డిపల్లి, తాడూరు మండలం తాడూర్, కోడేరు మండలంలోని మైలారం,తీగలపల్లి, గ్రామాలకు మీసేవ కేంద్రాల నిర్వ హణ కొరకు దరఖాస్తు చేసుకున్న 33 మంది అభ్యర్థుల కు గాను 28 మంది అభ్యర్థులు 20.02.2024 న పరీక్ష రాయగా వారిలో 12 మంది అభ్యర్థులు మౌఖిక పరీక్షలకు అర్హత సాధించగా వారికి కమిటీ ఆధ్వర్యంలో మౌఖిక పరీ క్షలను పూర్తి చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తుది ఫలితాలను త్వరలో వెల్లడిస్తామని తెలియజేశారు. కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సూపర్డెంట్ కార్తీక్ ,సి పి ఓ భూపాల్ రెడ్డి ,ఈ డి ఎం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే దేశంలో సమర్థవంతమైన పాలన

- గ్యారెంటీ హామీలను పక్కాగా అమలు చేసి పేదలను ఆదుకుంటాం
- కేటీఆర్ వాక్యలు అర్ధరహితం ప్రెస్ మీట్‌లో డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట (లింగాల), మేజర్‌న్యూస్:** పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ సమర్థవంతమైన పాలనతోనే దేశం పురోభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో పారదర్శకంగా కాంగ్రెస్ ప్రజా పాలన సాగిస్తుంటే ఓర్వలేక అధికారం కోల్పోయిన కేటీఆర్ అర్ధరహితంగా విమర్శలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేటలోని తన స్వగృ హంలో విలేకరుల సమావేశం నిర్వహించి అచ్చంపేట లో బిఆర్ఎస్ సమాజవేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యారెంటీ హామీలను పక్కగా అమలు చేసి పేదలను ఆదుకుంటామని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని అందరికీ ముందే తెలిసిన విషయమని అన్నారు. రేవంత్ రెడ్డి ని రాష్ట్ర పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టినాకనే కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు వచ్చినయని గుర్తుచేశారు. కేటీఆర్ అధికారం పోయిందనే బాధలో మాట్లాడుతున్న మాటలను ఎవరు పట్టించుకోరని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అధికార పార్టీ పైన విమర్శలు చేసి లబ్ధి పొందాలని, తమ ఉనికి కోసమే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ కారు షెడ్ కి చేరుకుంటుందని, పాతాళానికి చేరుకున్న పార్టీని పైకి లేపడం ఎవరి వల్ల కాదన్నారు. బిఆర్ఎస్ అవినీతి అక్రమాల ప్రభుత్వానికి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చలమగీతం పాడిన ఇంకా అనవసరమైన మాటలు చెప్పి ప్రజలను భ్రమలోకి నేడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు చర్యలు చేపడుతూ రెండింటిని అమలు లోకి తెచ్చిందని మరో రెండు స్కీములు కూడా అమలు చేయడానికి మూడు రోజుల్లో అమలు చేయబోతున్నట్టు ఏ ఒక్క హామీని కూడా వదిలిపెట్టకుండా అమలు చేసే బాధ్యత మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలందరూ కూడా సంక్షేమ పథకాలను ప్రజలకు చేస్తున్నారని అన్నారు. మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు నామీద అసత్య ఆరోపణలు చేస్తున్నాడని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. స్థానిక ఎమ్మార్వోల పర్మిషన్ తోనే ఇసుక రవాణా పారదర్శకంగా కొనసాగుతుందని,ఎక్కడ కూడా అవినీతి అక్రమంగా అక్రమాలు జరగడం లేదన్నారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని మళ్లీ ఒకసారి ప్రజలను మోసానికి గురిచేయడానికి అన్ని నియోజకవర్గాల్లో తిరుగుతున్నారని, మీరు ఎవరు ఎన్ని చేసినా ప్రజలు స్థితిలో లేరని కాబట్టి ఎన్నికల డ్రా మాలు అపి సజావుగా సాగుతున్న కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సలహాలు సూచనలు అందజేస్తే బాగుంటదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోపతయ్య, గోపాల్ రెడ్డి రాజేందర్, రఘురాం, బాబా కపిలవాయి శేఖర్, కొయ్యల శ్రీనివాసులు, తిరుపతయ్య గౌడ్, భరత్ కుమార్ రాజగోపాల్ , మహబు బ్ అలి, గౌస్ విష్ణు, చందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల నిలయంగా బాలికల గురుకులం

- బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల గంగాపూర్ రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల సమస్యల నిలయంగా మారిందని బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. సోమవారం బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. గురుకులాన్ని పరిశీలించారు. విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 480 మంది విద్యార్థులకు సరిపోను బాత్రూములు, తరగతి గదులు, విశ్రాంతి గదులు లేకపోవడం వల్ల విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఆరు మంది విద్యార్థులు ఉండవలసిన రూములో 20 మందికి పైగా ఉండటం వల్ల వాళ్ల బ్యాగులు పెట్టుకోవడానికి కూడా స్థలం సరిపోక తరగతి గదిలలో నిద్రిస్తున్నారని, డైనింగ్ హాలు కూడా ఇరుకుగా ఉందని, హాస్టల్ రూముల స్లాబ్ పెచ్చులు ఊడిపోయి ప్రమాదకరంగా మారాయని, కిటికీలు కూడా లేవని, విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే జవాబుదారీ ఎవరని ఆవేదన వ్యక్తం చేశారు .సంబంధిత అధికారులు స్థానిక శాసనసభ్యులు తక్షణమే గురుకుల పాఠశాలను సందర్శించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో బీసీసేన జిల్లా నాయకులు కుర్వగడ్డ పల్లి గోపాల్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, నియోజవర్గం కార్యదర్శి రామస్వామి పాల్గొన్నారు.

## ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 62 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు. కార్యక్రమంలో సీపీవో జే వెంకట రమణ, జడ్పీ సీఈవో యాదయ్య, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903